# భారత్ వర్సెస్ పాక్ రోహిత్, కోహ్లీ లేని లోటు కనిపిస్తుందా సూర్య సేన ముందు కొత్త సవాల్




టీ20 ప్రపంచకప్ 2026లో అసలైన అసలు సిసలైన సమరం వచ్చేసింది. ఫిబ్రవరి 15న కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం వేదికగా భారత్ పాకిస్థాన్ జట్లు తలపడనున్నాయి. గ్రూప్-ఎలో జరగనున్న ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు నేరుగా సూపర్-8కు చేరుకుంటుంది. అయితే, ఈసారి మ్యాచ్ చాలా ప్రత్యేకం. దశాబ్ద కాలంగా జట్టును నడిపించిన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజాలు లేకుండానే టీమిండియా పాకిస్థాన్‌తో తలపడుతోంది. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలో సరికొత్త యువ భారతం దాయాదులకు చుక్కలు చూపించేందుకు సిద్ధమైంది.ఈ హై-వోల్టేజ్ మ్యాచ్‌లో రెండు జట్లకు చెందిన మొత్తం 15 మంది ఆటగాళ్లు సరికొత్త అనుభవాన్ని రుచిచూడనున్నారు. ఇప్పటివరకు టీ20 వరల్డ్ కప్ వేదికపై భారత్-పాక్ పోరులో పాలుపంచుకోని యువ ఆటగాళ్లు ఈసారి ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. భారత్ తరపున అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, సంజూ శాంసన్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, ఇషాన్ కిషన్, కుల్దీప్ యాదవ్ తొలిసారి ఈ మెగా పోరులో అరంగేట్రం చేయబోతున్నారు. వీరంతా ఇప్పటికే ఐపీఎల్, ద్వైపాక్షిక సిరీస్‌లలో సత్తా చాటిన వారే కావడంతో, పాక్ బౌలర్లకు దడ పుట్టించడం ఖాయం.కేవలం టీమిండియాలోనే కాదు, పాకిస్థాన్ జట్టులో కూడా చాలా మంది కొత్త ఆటగాళ్లు భారత్‌తో పోరుకు సిద్ధమవుతున్నారు. పాక్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాకు కూడా టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌పై ఆడిన అనుభవం లేదు. అతనితో పాటు సాహిబ్జాదా ఫర్హాన్, సామ్ అయూబ్, ఖవాజా నఫే, ఫహీమ్ అష్రఫ్, అబ్రార్ అహ్మద్, సల్మాన్ మీర్జా, ఉస్మాన్ తారిక్ కూడా ఈ లిస్టులో ఉన్నారు. భారత స్పిన్ మాంత్రికుడు ధోనీ సలహాతో తన బౌలింగ్ శైలిని మార్చుకున్న ఉస్మాన్ తారిక్ ఈసారి పాకిస్థాన్‌కు ట్రంప్ కార్డ్‌గా మారే అవకాశం ఉంది.రికార్డులు ఏం చెబుతున్నాయి?టీ20 వరల్డ్ కప్ చరిత్రను చూస్తే పాకిస్థాన్‌పై భారత్‌దే పైచేయిగా ఉంది. ఇప్పటివరకు జరిగిన 8 ముఖాముఖి పోరుల్లో టీమిండియా 7 సార్లు విజయం సాధించగా, పాకిస్థాన్ కేవలం ఒకే ఒక్కసారి మాత్రమే గెలిచింది. ఇటీవల జరిగిన ఆసియా కప్‌లో కూడా వరుసగా మూడు సార్లు పాకిస్థాన్‌ను మట్టికరిపించిన ఉత్సాహంతో భారత్ ఉంది. విరాట్ కోహ్లీ వంటి ఛేజింగ్ మాస్టర్ లేకపోయినా, సూర్యకుమార్ యాదవ్ తన దూకుడుతో పాక్ బౌలర్ల లయను దెబ్బతీస్తాడని అభిమానులు ఆశిస్తున్నారు. కొలంబో పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుండటంతో కుల్దీప్ యాదవ్, రవి బిష్ణోయ్ వంటి బౌలర్లు మ్యాచ్ ఫలితాన్ని మార్చగలరు.

# అభిషేక్ శర్మ అంటే పాకిస్థాన్‌కు అంత భయమా



ఫిబ్రవరి 15, ఆదివారం నాడు కొలంబోలోని ఆర్.ప్రేమదాస స్టేడియం వేదికగా జరగనున్న భారత్ -- పాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్ పోరుకు రంగం సిద్ధమైంది. అయితే మ్యాచ్ మొదలవ్వక ముందే మైదానం బయట మాటల యుద్ధం ముదిరింది. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మను టార్గెట్ చేస్తూ పాకిస్థాన్ మాజీ ఆటగాళ్లు చేస్తున్న వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెగలు పుట్టిస్తున్నాయి. అభిషేక్ బ్యాటింగ్ స్టైల్‌ను కించపరుస్తూ పాక్ మాజీ పేసర్ మహమ్మద్ అమీర్ చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.పాకిస్థాన్ టీవీ షోలో పాల్గొన్న మాజీ పేసర్ మహమ్మద్ అమీర్, టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మపై నోరు పారేసుకున్నాడు. అభిషేక్ ఒక టెక్నిక్ లేని బ్యాటర్ అని, అతను కేవలం స్లాగర్ మాత్రమేనని అమీర్ ఎద్దేవా చేశాడు. "అభిషేక్ శర్మకు ప్రతి బంతినీ బాదడం తప్ప ఏమీ తెలియదు. అతను ఆడే 8 ఇన్నింగ్స్‌ల్లో ఒక్కటి మాత్రమే క్లిక్ అవుతుంది. అతన్ని అవుట్ చేయడం చాలా ఈజీ. బాడీకి దగ్గరగా స్వింగ్ చేస్తే చాలు అభిషేక్ దొరికిపోతాడు" అంటూ తన అక్కసు వెళ్లగక్కాడు. అమీర్ చేసిన ఈ వ్యాఖ్యలపై భారత క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు.అభిషేక్ శర్మ ఈ మెగా మ్యాచ్‌లో ఆడతాడా లేదా అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారింది. యూ ఎస్ఏతో జరిగిన మ్యాచ్ సమయంలో అతను అస్వస్థతకు గురవడంతో, నమీబియాతో జరిగిన మ్యాచ్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడని సమాచారం అందుతున్నప్పటికీ, తుది నిర్ణయం మాత్రం మ్యాచ్ రోజే తీసుకోనున్నారు. అయితే అభిషేక్ శర్మ ఒకవేళ మైదానంలోకి దిగితే మాత్రం పాక్ బౌలర్లకు చుక్కలు చూపించడం ఖాయమని విశ్లేషకులు భావిస్తున్నారు. అందుకే పాక్ మాజీలు అతనిపై ఇలాంటి మైండ్ గేమ్స్ ఆడుతున్నారని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు.మరోవైపు పాక్ మాజీ వికెట్ కీపర్ కామ్రాన్ అక్మల్ మాత్రం కాస్త వాస్తవానికి దగ్గరగా మాట్లాడారు. "టీమిండియాలో కేవలం ఒక్క అభిషేక్ శర్మ మాత్రమే లేడు.. ఆ జట్టులో ఉన్న ప్రతి బ్యాటర్ ఒక అభిషేక్ శర్మలాగే విరుచుకుపడగలరు" అంటూ పాక్ జట్టును హెచ్చరించారు. భారత జట్టులోని బ్యాటింగ్ డెప్త్‌ను చూసి పాకిస్థాన్ బౌలర్లు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొలంబోలోని ఆర్. ప్రేమదాస స్టేడియం స్పిన్నర్లకు అనుకూలించే అవకాశం ఉండటంతో, భారత్ జట్టులోని స్పిన్ ఆల్ రౌండర్లు పాకిస్థాన్‌కు చుక్కలు చూపించే అవకాశం ఉంది.

# టీ20 వరల్డ్ కప్ పాయింట్ల పట్టిక తలకిందులు

టీ20 ప్రపంచ కప్ 2026 అసలు సిసలైన మజాను ఇస్తోంది. టోర్నీలో 26 మ్యాచ్‌లు ముగిసేసరికి పాయింట్ల పట్టిక తలకిందులైంది. ఒకప్పుడు పసికూనలుగా భావించిన జట్లు ఇప్పుడు దిగ్గజ జట్లకు చుక్కలు చూపిస్తున్నాయి. అమెరికా నుంచి జింబాబ్వే వరకు ప్రతి చిన్న జట్టు ఇప్పుడు జెయింట్ కిల్లర్?గా మారుతుండటంతో సూపర్-8 రేసు రసవత్తరంగా మారింది.

**గ్రూప్-A: అమెరికా గర్జన**

చెన్నైలో జరిగిన మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌ను 93 పరుగుల తేడాతో మట్టికరిపించిన అమెరికా, పాయింట్ల పట్టికలో మూడవ స్థానానికి చేరుకుంది. మొదట బ్యాటింగ్‌లో 196 పరుగులు చేసిన అమెరికా, తర్వాత డచ్ జట్టును కేవలం 103 పరుగులకే కుప్పకూల్చింది. ఈ విజయంతో నెదర్లాండ్స్ నాలుగో స్థానానికి పడిపోగా.. భారత్ అగ్రస్థానంలో, పాకిస్థాన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాయి. అమెరికా దూకుడు చూస్తుంటే సూర్-8 రేసులో ఏవైనా అద్భుతాలు జరగొచ్చనిపిస్తోంది.

**గ్రూప్-B: ఆస్ట్రేలియాకు జింబాబ్వే షాక్**

ఈ వరల్డ్ కప్‌లో ఇప్పటివరకు జరిగిన అతిపెద్ద అప్‌సెట్ ఇదే. పటిష్టమైన ఆస్ట్రేలియాను 23 పరుగుల తేడాతో ఓడించి జింబాబ్వే సంచలనం సృష్టించింది. దీంతో 2 మ్యాచ్‌ల్లో 2 విజయాలతో జింబాబ్వే రెండో స్థానానికి చేరగా, శ్రీలంక మొదటి స్థానంలో ఉంది. మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియా మూడో స్థానానికి పడిపోవడంతో ఆ జట్టు సూపర్-8 అవకాశాలు ఇప్పుడు ప్రమాదంలో పడ్డాయి. ఐర్లాండ్, ఒమన్ జట్లు ఇంకా పాయింట్ల ఖాతా తెరవలేదు.

**గ్రూప్-C: ఇంగ్లాండ్‌కు ఇటలీ సెగ**

వెస్టిండీస్ రెండు విజయాలతో గ్రూప్-జలో టాప్‌లో ఉండగా, ఇటలీ , 




స్కాట్లాండ్ జట్లు ఇంగ్లాండ్‌కు గట్టి పోటీ ఇస్తున్నాయి. నెట్ రన్ రేట్ కారణంగా డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లాండ్ ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉంది. ఇటలీ వంటి చిన్న జట్టు మూడవ స్థానంలో ఉండటం క్రికెట్ విశ్లేషకులను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. నేపాల్ రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోయి అట్టడుగున నిలిచింది.

**గ్రూప్-D: న్యూజిలాండ్ ఆధిపత్యం**

ఈ గ్రూప్‌లో న్యూజిలాండ్, సౌతాఫ్రికా తలో 4 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. అయితే అనూహ్యంగా యూఏఈ జట్టు కెనడాపై గెలిచి మూడో స్థానానికి ఎగబాకింది. ఆశ్చర్యకరంగా ఆఫ్ఘనిస్థాన్ ఇంకా తన తొలి గెలుపు కోసం ఎదురుచూస్తూ నాలుగో స్థానంలో ఉంది. ఈ గ్రూప్‌లో కివీస్ తన ఆధిపత్యాన్ని చాటుతూ సూపర్-8కు దాదాపు అర్హత సాధించింది.

# ఇక రాత్రి 7 గంటల తర్వాత వారు మీకు కాల్ చేయరు




రుణ వాయిదా గడువు ముగిసిన తర్వాత సాయంత్రం లేదా రాత్రి వేళల్లో మీకు కాల్స్ వస్తుంటే మీపై మరింత ఒత్తిడి పెరుగుతుంది. ఇప్పుడు ఈ సమస్యలు అరికట్టబోతున్నాయి. రికవరీ ఏజెంట్లు సాయంత్రం 7 గంటల తర్వాత కాల్స్ చేయలేరు లేదా సందర్శించలేరు అని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. కొత్త నిబంధనలతో రుణ రికవరీ ఏజెంట్ల ఏకపక్షాన్ని అరికట్టడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.ఆర్బీఐ కొత్త మార్గదర్శకాల ప్రకారం, సాయంత్రం 7 గంటల తర్వాత రికవరీ కాల్స్ లేదా మిమ్మల్ని కలవడం కూడా అనుమతి ఉండదు. అంటే ఈ సమయంలో మీ ఇంటికి రావడం, మీరెక్కడ ఉన్నారో సంప్రదించడం కూడా అనుమతి ఉండదని ఆర్బీఐ స్పష్టం చేసింది. ఆర్బీఐ ప్రకారం, ఈ సవరించిన మార్గదర్శకాలు జూలై 1 నుండి అమల్లోకి వస్తాయి. ఈ నియమాలు అన్ని వాణిజ్య బ్యాంకులు, చిన్న ఆర్థిక బ్యాంకులు, చెల్లింపు బ్యాంకులు, ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు, స్థానిక ప్రాంత బ్యాంకులకు వర్తిస్తాయి. ఆర్బీఐ గవర్నర్ ఇటీవలి ద్రవ్య విధాన సమావేశంలో ఈ ప్రకటన చేశారు.ఆర్బీఐ మార్గదర్శకాలు ఇవే:సమయ పరిమితులు: ఇప్పుడు రికవరీ ఏజెంట్లు ఉదయం 8 గంటలకు ముందు, సాయంత్రం 7 గంటల తర్వాత మీకు కాల్ చేయలేరు లేదా మీ ఇంటికి రాలేరు.ప్రైవసీకి గౌరవం: ఏజెంట్ మీతో లేదా మీ హామీదారుడితో మాత్రమే మాట్లాడతారు. వారు మీ బంధువులు, స్నేహితులు లేదా పొరుగువారికి ఫోన్ చేసి మిమ్మల్ని ఇబ్బంది పెట్టలేరు.దుర్భాషపై నిషేధం: ఈ సమయంలో సోషల్ మీడియాలో సందేశాలు పంపడం ద్వారా దుర్భాషను ఉపయోగించడం, బెదిరించడం కూడా ఇప్పుడు నేరమే.దుఃఖ సమయంలో: కుటుంబంలో మరణం, వివాహం లేదా పండుగ జరిగితే, అటువంటి సున్నితమైన సందర్భాలలో ఏజెంట్లు ఇంటికి రాలేరు.మీకు నచ్చిన స్థానం: ఏజెంట్ మీరు పేర్కొన్న ప్రాంతానికి మాత్రమే రావాలి. లేదా వినియోగదారుడు చెప్పి ప్రాంతానికి మాత్రమే రావాలి. అంటే మీ ఇంటికి లేదా కార్యాలయానికి రావచ్చు.గుర్తింపు అవసరం: బ్యాంకు అధికారికంగా అధికారం ఇచ్చిన వ్యక్తి మాత్రమే మిమ్మల్ని సందర్శించగలరు. డబ్బు అందిన వెంటనే వారు రసీదును అందించాలి.

# రూపాయి నాణెం తయారీకి ఎంత ఖర్చు అవుతుందో తెలుసా



రూ.1 తయారు చేయడానికి దాని ధర కంటే ఎక్కువ ధర పడుతుంది. అవును.. మీరు విన్నది అక్షరాలా నిజం. అయినా ప్రభుత్వం రూ.1ని ఎందుకు ముద్రిస్తుందంటే.. దీని వెనుక ఒక కారణం ఉంది. అసలు రూపాయి తయారీకి ఎంత ఖర్చు అవుతుంది అనే వివరాలు చూద్దాం.మన దేశంలో రూ.1, రూ.2, రూ.5. రూ.10, రూ.20 కాయిన్స్ ప్రస్తుతం చలామణిలో ఉన్న విషయం తెలిసిందే. గతంలో పైసల నాణెలు కూడా ఉండగా.. ఇప్పుడు అవి చలామణిలో ఉండటం లేదు. కానీ రూపాయి మనందరం వాడుతూ ఉంటాం. కిరాణా షాపులో వస్తువుల కొనుగొలు లేదా బస్సులో టికెట్ కోసం రూపాయి యూజ్ చేస్తూ ఉంటాం. అయితే రూపాయి తయారు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు.మన దేశంలో రూ.1, రూ.2, రూ.5. రూ.10, రూ.20 కాయిన్స్ ప్రస్తుతం చలామణిలో ఉన్న విషయం తెలిసిందే. గతంలో పైసల నాణెలు కూడా ఉండగా.. ఇప్పుడు అవి చలామణిలో ఉండటం లేదు. కానీ రూపాయి మనందరం వాడుతూ ఉంటాం. కిరాణా షాపులో వస్తువుల కొనుగొలు లేదా బస్సులో టికెట్ కోసం రూపాయి యూజ్ చేస్తూ ఉంటాం. అయితే రూపాయి తయారు చేయడానికి ఎంత ఖర్చు అవుతుందో మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు.ఒక్క రూపాయి కాయిన్ తయారు చేయడానికి దాని విలువ కంటే ఎక్కువ ఖర్చవుతుంది. అవును.. మీరు విన్నది నిజమే. ఒక్క రూపాయి కాయిన్ ముద్రణకు రూ.1.11 ఖర్చవుతుంది. అంటే ప్రభుత్వానికి అదనంగా రూ.1పై 11 పైసలు ఎక్కువ భరిస్తుంది. అయినా ప్రభుత్వం ఆ నాణేలను తయారుచేయడం వెనుక ఒక కారణం ఉంది.ఒక్క రూపాయి కాయిన్ తయారు చేయడానికి దాని విలువ కంటే ఎక్కువ ఖర్చవుతుంది. అవును.. మీరు విన్నది నిజమే. ఒక్క రూపాయి కాయిన్ ముద్రణకు రూ.1.11 ఖర్చవుతుంది. అంటే ప్రభుత్వానికి అదనంగా రూ.1పై 11 పైసలు ఎక్కువ భరిస్తుంది. అయినా ప్రభుత్వం ఆ నాణేలను తయారుచేయడం వెనుక ఒక కారణం ఉంది.కరెన్సీ నోటు 5 ఏళ్లు మాత్రమే బాగుంటుంది. ఆ తర్వాత చినిగిపోయే అవకాశముంటుంది. కానీ కాయిన్ 100 ఏళ్ల వరకు చెక్కు చెదరదు. ఒకవేళ కాయిన్స్ పాడైపోయినా లోహాన్ని కలిగింది కొత్త నాణెలను తయారుచేయవచ్చు. అందుకే నష్టమైనా కాయిన్స్‌ను తయారుచేస్తున్నారు.కరెన్సీ నోటు 5 ఏళ్లు మాత్రమే బాగుంటుంది. ఆ తర్వాత చినిగిపోయే అవకాశముంటుంది. కానీ కాయిన్ 100 ఏళ్ల వరకు చెక్కు చెదరదు. ఒకవేళ కాయిన్స్ పాడైపోయినా లోహాన్ని కలిగింది కొత్త నాణెలను తయారుచేయవచ్చు. అందుకే నష్టమైనా కాయిన్స్‌ను తయారుచేస్తున్నారు.ఇక చిల్లల సమస్య రాకుండా ఉండటానికి కూడా రూ.1 కాయిన్‌ను తయారుచేస్తున్నారు. రూ.5 నాణెం తయారీకి రూ.3.69 పైసలు, రూ.10 నాణెంకు రూ.5.54 పైసలు ఖర్చు చేస్తున్నారు. ఇక కరెన్సీ నోట్ల తయారీ విషయానికొస్తే.. రూ.10 నోటుకు 96 పైసలు, రూ.100 నోటుకు రూ.1.77 పైసలు, రూ.500 నోటుకు రూ.2.29 పైసల ఖర్చవుతుంది.ఇక చిల్లల సమస్య రాకుండా ఉండటానికి కూడా రూ.1 కాయిన్‌ను తయారుచేస్తున్నారు. రూ.5 నాణెం తయారీకి రూ.3.69 పైసలు, రూ.10 నాణెంకు రూ.5.54 పైసలు ఖర్చు చేస్తున్నారు. ఇక కరెన్సీ నోట్ల తయారీ విషయానికొస్తే.. రూ.10 నోటుకు 96 పైసలు, రూ.100 నోటుకు రూ.1.77 పైసలు, రూ.500 నోటుకు రూ.2.29 పైసల ఖర్చవుతుంది.భారత ప్రభుత్వ మెంట్‌లలో కరెన్సీని తయారుచేస్తారు. హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా, నోయిడాలో ఈ మింట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఫెర్రిటిక్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నాణెలను తయారుచేస్తున్నారు. రూపాయి నాణెం తయారీకి అదనపు ఖర్చు అవుతున్నప్పటికీ.. మిగతా నాణెల తయారీలో ఆ నష్టం భర్తీ అవుతుందిభారత ప్రభుత్వ మెంట్‌లలో కరెన్సీని తయారుచేస్తారు. హైదరాబాద్, ముంబై, కోల్‌కత్తా, నోయిడాలో ఈ మింట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఫెర్రిటిక్ స్టెయిన్‌లెస్ స్టీల్‌తో నాణెలను తయారుచేస్తున్నారు. రూపాయి నాణెం తయారీకి అదనపు ఖర్చు అవుతున్నప్పటికీ.. మిగతా నాణెల తయారీలో ఆ నష్టం భర్తీ అవుతుంది

# భారతీయ ఇళ్లలో రూ.452 లక్షల కోట్ల బంగారం సంచలన నివేదిక!



భారతదేశంలో బంగారం అనేది కేవలం ఒక లోహం కాదు, ఇది సంస్కృతి, సంప్రదాయం, ఆస్తి, ఆర్థిక భద్రతతో ముడిపడిన ఒక లోతైన సెంటిమెంట్. తరతరాలుగా భారతీయులు బంగారాన్ని కేవలం ఆభరణంగా కాకుండా అత్యవసర పరిస్థితుల్లో ఆదుకునే ఒక విలువైన ఆస్తిగా భావిస్తూ వచ్చారు. నిపుణులు అంచనా ప్రకారం, భారతీయ కుటుంబాల వద్ద దాదాపు 30 వేల టన్నుల బంగారం నిల్వ ఉంది. ప్రస్తుత అంతర్జాతీయ బంగారం ధరల ప్రకారం.. ఈ పసిడి విలువ సుమారు 5 ట్రిలియన్ డాలర్లుగా గుర్తించారు. ఇది భారతీయ కరెన్సీలో సుమారు 452 లక్షల కోట్లకు సమానం అని నిపుణుల నివేదికలు చెబుతున్నాయి.ఈ భారీ సంపద భారతదేశం ఒక సంవత్సరంలో ఆర్జించే మొత్తం ఆదాయాన్ని సైతం మించిపోవడం విశేషం. ఐఎంఎఫ్ వరల్డ్ ఎకనామిక్ అవుట్ లుక్ అక్టోబర్ 2025 నివేదిక ప్రకారం, 2025-26 సంవత్సరానికి భారతదేశ నామమాత్రపు స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) 4.125 ట్రిలియన్ డాలర్లుగా అంచనా వేశారు. జీడీపీ అనేది ఒక సంవత్సరంలో దేశం ఉత్పత్తి చేసే వస్తువులు, సేవల మొత్తం విలువను సూచిస్తుంది. కానీ భారతీయ ఇళ్లలో ఉన్న బంగారం అనేది తరతరాలుగా కూడబెట్టిన సంపద. బంగారం ధరలు పెరిగితే దీని విలువ పెరుగుతుంది, తగ్గితే తగ్గుతుంది.వాస్తవానికి, దేశంలో బంగారం నిల్వలు ఎక్కువ అయినప్పటికీ, భారతీయ కుటుంబాల చేతుల్లో ఉన్నంత పెద్ద మొత్తంలో బంగారం ప్రపంచంలో మరెక్కడా కనిపించదు. ఇటీవలి ఏళ్లలో బంగారం ధరలు విపరీతంగా పెరగడం వల్ల ఈ సంపద విలువ మరింత పెరిగింది. 2025 ఏడాదిలోనే బంగారం ధరలు దాదాపు 65 శాతానికి పెరిగాయని గణాంకాలు చెబుతున్నాయి. డాలర్ మరియు ప్రభుత్వ బాండ్లపై నమ్మకం తగ్గిపోవడం, ప్రధాన దేశాల్లో ఆర్థిక ఒత్తిళ్లు, ప్రపంచవ్యాప్తంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు పెరగడం వంటి అనేక అంతర్జాతీయ కారణాలు ఈ పెరుగుదలకు దారితీశాయి. పెట్టుబడిదారులు, కేంద్ర బ్యాంకులు సైతం బంగారాన్ని మళ్లీ ఒక సురక్షితమైన ఆర్థిక పెట్టుబడిగా పరిగణిస్తుండటంతో ప్రపంచ పరిస్థితులకు అనుగుణంగా బంగారం విలువ నిరంతరం పెరుగుతోంది.భారతీయ ఇళ్లల్లో బంగారం కీలక పాత్ర:భారతీయ ఇళ్లలో బంగారం కీలక పాత్ర పోషిస్తుంది. ఇది కేవలం పెట్టుబడిగా మాత్రమే కాకుండా, సామాజిక భద్రతా భావాన్ని కూడా కల్పిస్తుంది. పెళ్లిళ్లు, పండగలు వంటి శుభకార్యాలలో దీనికి ప్రాధాన్యత ఉంది. అలాగే, కష్టకాలంలో ఆర్థిక సహాయంగా నిలుస్తుందనే నమ్మకం బలంగా పాతుకుపోయింది. అయితే నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఇంట్లో నిల్వ ఉన్న బంగారం నేరుగా ఆదాయాన్ని ఆర్జించదు. ఇది వ్యాపారాలు లేదా ఉద్యోగాల వలె ఆర్థిక వృద్ధిని నడిపించదు. దేశాభివృద్ధికి ప్రత్యక్షంగా తోడ్పడదని, కేవలం అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే సంపదగానే చూడాలని వారు సూచిస్తున్నారు.అయితే ప్రస్తుత రోజుల్లో బంగారం పట్ల భారతీయుల అభిప్రాయం నెమ్మదిగా మారుతోంది. చాలా మంది భారతీయులు తమ వద్ద ఉన్న బంగారాన్ని

## ఇక పై అలా చేయకూడదు షాకింగ్ నిర్ణయం తీసుకున్న రెబల్ స్టార్



డైరెక్టర్స్ విషయంలో ప్రభాస్ ఇంకాస్త కఠినంగా ఉండబోతున్నారా..? నమ్మకం పెట్టుకుని ఛాన్స్ చేసిన చిన్న దర్శకులంతా ముంచేస్తుంటే.. ఇకపై అవకాశం ఇచ్చే విషయంలో ఒకటికి రెండుసార్లు ఆలోచించుకుంటున్నారా.. విజువల్ ఎఫెక్ట్స్ బేస్డ్ సినిమాలు, లార్జర్ దెన్ లైఫ్ క్యారెక్టర్లు ప్రభాస్ నుంచి ఊహించడం కష్టమేనా..? అసలు రెబల్ స్టార్ తీసుకున్న ఆ డిసిషన్ ఏంటి..? బాహుబలితో ఒక్కసారిగా ప్రభాస్ ఎవరెస్ట్ ఎక్కి కూర్చున్నారు. దెబ్బకు ప్యాన్ ఇండియన్ హీరో అయిపోయారు. అంత మార్కెట్ ఉన్నా.. దర్శకుల విషయంలో మాత్రం ఎప్పుడూ పట్టుదలకు పోలేదు ప్రభాస్.అప్పట్లో ఊపేసింది..! 90'ం కిడ్స్ ఫేవరెట్ యాంకర్.. ఈ అమ్మడు గుర్తుందా.?కథ నచ్చితే చిన్న దర్శకులకు కూడా ఛాన్సిచ్చారు. ఇంకా చెప్పాలంటే బాహుబలి తర్వాత ప్రశాంత్ నీల్ మినహా.. ఆయన పని చేసిన దర్శకులంతా మీడియం రేంజే. బాహుబలి లాంటి మెగా బ్లాక్‌బస్టర్ తర్వాత రన్ రాజా రన్ లాంటి చిన్న సినిమా తీసిన సుజీత్‌ను నమ్మి సాహో చేసారు ప్రభాస్. ఆయన నమ్మకం తెలుగులో నిలబడకపోయినా.. హిందీలో వర్కవుట్ అయింది. ప్రభాస్ ప్యాన్ ఇండియా మార్కెట్ పెరగడంలో సాహో బాగా హెల్ప్ అయింది. కానీ ఆ తర్వాతే ఏ దర్శకుడూ ప్రభాస్ నమ్మకాన్ని నిలబెట్టలేకపోయాడు.ఎదురు కట్నమైనా ఇస్తా..! అమ్మాయిలో అలాంటి క్వాలిటీస్ ఉండాలి : జబర్దస్త్ నరేష్జిల్ ఫ్లాపైనా.. రాధాకృష్ణ కుమార్ చెప్పిన కథ నచ్చి రాధే శ్యామ్ చేసారు ప్రభాస్. అది డిజాస్టర్ అయింది.. ఆ తర్వాత ఓం రౌత్‌ను నమ్మి ఆదిపురుష్ చేసి విమర్శల పాలయ్యారు. నాగ్ అశ్విన్ మాత్రమే ప్రభాస్ నమ్మకం వమ్ము చేయకుండా.. కల్కితో 1000 కోట్ల సినిమా ఇచ్చారు. ప్రశాంత్ నీల్ సైతం సలార్‌తో అదిరిపోయే మాస్ ట్రీట్ ఇచ్చారు. మొన్న రాజా సాబ్‌తో మరోసారి ప్రభాస్‌కు షాక్ తప్పలేదు. అంతకుముందు చిన్న సినిమాలు చేసిన మారుతిని నమ్మి రాజా సాబ్ లాంటి పెద్ద ప్రాజెక్ట్ ఇచ్చారు ప్రభాస్.. కానీ ఫలితం అందరికీ తెలిసిందే. అందుకే ఇకపై భారీ ప్రాజెక్ట్స్ విషయంలో రిస్క్ తీసుకునేందుకు ప్రభాస్ సిద్ధంగా లేరని తెలుస్తుంది. ప్రస్తుతం రెబల్ స్టార్ చేస్తున్న కల్కి 2, సలార్ 2, ఫౌజీ, స్పిరిట్ అన్నీ పేరున్న దర్శకులతోనే..!



## రెమ్యునరేషన్స్‌లో కోత రిస్క్ తీసుకోడానికి రెడీ అంటున్న హీరోలు

మన హీరోలలో మార్పు మొదలైందా లేదంటే నిర్మాతలలోనే మార్పు మొదలైందా..? మార్పు ఎక్కడ మొదలైందో తెలియదు కానీ హీరోలకు ముందు ఇచ్చిన రెమ్యునరేషన్స్ మాత్రం ఇప్పుడు ఇవ్వట్లేదనేది నిజం. అన్నీ బాగా లెక్కలేసుకున్నాకే రంగంలోకి దిగుతున్నారు నిర్మాతలు. దానికి హీరోలు కూడా ఓకే అనక తప్పట్లేదు. మరి ఈ మార్పేంటో మనం కూడా చూద్దామా..? టాలీవుడ్‌లో టాప్ హీరోల రెమ్యునరేషన్స్ ఎలా ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పాలా..? ఒక్కో సినిమాకు వందల కోట్లు తీసుకుంటున్నారు వాళ్లు.ప్రేమించి పెళ్లాడింది.. కట్ చేస్తే 16రోజులకే విడాకులు.. ఈ బ్యూటీ ఎవరో తెలుసా.?మీడియం రేంజ్ హీరోలు కూడా 30 కోట్లు కావాలంటున్నారు. కానీ ఓటిటి డీల్స్ బాగా తగ్గేసరికి.. హీరోల పారితోషికంలో కోత తప్పట్లేదు. బడ్జెట్ కంట్రోలింగ్ కోసం రెమ్యునరేషన్స్ కంటే షేర్ వైపు అడుగులేస్తున్నారు మన హీరోలు. రవితేజ రిస్క్ కంట్రోల్‌పై ఫోకస్ పెట్టారు. 20 నుంచి 25 కోట్లు ఆయన పారితోషికమే వెళ్తుంటే.. బడ్జెట్ 40 కోట్లు దాటిపోతుంది. వివిఎఫ్ఎక్స్ బేస్డ్ అయితే 80 కోట్లకు చేరుతుంది.కమిట్మెంట్‌కు నో చెప్పా.. పెద్ద సినిమా ఆఫర్స్ పోయాయి.. పొలిమేర బ్యూటీ షాకింగ్ కామెంట్స్అందుకే రేట్ తగ్గించి లాభాల్లో షేర్ తీసుకునేలా ప్లాన్ చేస్తున్నారు మాస్ రాజా. మొన్న భర్త మహాశయులకు విజ్ఞప్తి అలా చేసిందే.. ఇప్పుడు ఇరుముడి కూడా అలాగే చేస్తున్నట్లు తెలుస్తుంది. లాభాల్లో వాటా అంటే రిస్క్ ఉంటుంది కానీ తప్పదంటున్నారు రవితేజ. నాని, సాయి ధరమ్ తేజ్, బాలయ్య లాంటి స్టార్స్ సైతం ఈ రిస్క్ తీసుకోడానికి రెడీ అవుతున్నారు. ఓటిటి మార్కెట్ ఒకప్పట్లా లేదు కాబట్టి.. బడ్జెట్‌లో ఆ మాత్రం కంట్రోల్ ఉండాలంటే ఫీజులో కోతలు తప్పట్లేదు. ఫ్లాపైతే రిస్కే గానీ.. సినిమా హిట్టైతే ముందుకంటే ఎక్కువ రెమ్యునరేషన్ వర్కవుట్ అవుతుంది.

## మేడం సార్ మేడం అంతే కుర్రాళ్లను కవ్విస్తున్న పూజిత పొన్నాడ



2016లో కింగ్ నాగార్జున నటించిన ఊపిరి సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది పూజిత పొన్నాడ. ఆ తర్వాత అక్కినేని హీరో నాగ చైతన్య ప్రేమమ్ సినిమాలో కాలేజ్ స్టూడెంట్ గా కనిపించింది. ఈ రెండు సినిమాల్లో తన క్యూట్ నెస్ తో ఆకట్టుకుంది పూజిత. కాగా పూజితకు మంచి గుర్తింపు తీసుకొచ్చిన సినిమా ఏదంటే రామ్ చరణ్ రంగస్థలం అనే చెప్పాలి. ఇందులో హీరో ఆది పినిశెట్టి ప్రియురాలు పద్మ పాత్రలో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది. సినిమాలో కనిపించింది కొంత సేపే అయినా తన నటనతో ఆకట్టుకుంది పూజిత. రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ అమ్మడు.కాగా పూజితకు మంచి గుర్తింపు తీసుకొచ్చిన సినిమా ఏదంటే రామ్ చరణ్ రంగస్థలం అనే చెప్పాలి. ఇందులో హీరో ఆది పినిశెట్టి ప్రియురాలు పద్మ పాత్రలో ఆమె అభినయం అందరినీ ఆకట్టుకుంది. సినిమాలో కనిపించింది కొంత సేపే అయినా తన నటనతో ఆకట్టుకుంది పూజిత. రంగస్థలం సినిమా తర్వాత వరుస అవకాశాలు అందుకుంది ఈ అమ్మడు.ఆ తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ తదితర సినిమాల్లో నటించింది పూజిత. అలాగే రవితేజ రావణాసుర సినిమాల్లో మరో కీలక పాత్ర పోషించింది.ఆ తర్వాత రాజుగాడు, బ్రాండ్ బాబు, హ్యాపీ వెడ్డింగ్, కల్కి, వేర్ ఈజ్ వెంకట లక్ష్మి, రన్, మిస్ ఇండియా, కథ కంచికి మనం ఇంటికి, ఓదెల రైల్వే స్టేషన్ తదితర సినిమాల్లో నటించింది పూజిత. అలాగే రవితేజ రావణాసుర సినిమాల్లో మరో కీలక పాత్ర పోషించింది.అయితే ఎందుకోకానీ ఈ ముద్దుగుమ్మ క్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. అయితే ఎందుకోకానీ ఈ ముద్దుగుమ్మక్రేజ్ మాత్రం రావడం లేదు. వరుసగా సినిమాలు చేస్తునా.. అందం అభినయం రెండూ ఉన్న కూడా ఈ అమ్మడికి అంతగా గుర్తింపు రావడంలేదు. ఇటీవల పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కూడా కనిపించింది. ఓ స్పెషల్ సాంగ్ లో మెరిసింది ఈ భామ. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో అదిరిపోయే ఫోటోలను పంచుకుంది. ఇటీవల పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన హరిహర వీరమల్లు సినిమాలో పూజిత కూడా కనిపించింది. ఓ స్పెషల్ సాంగ్ లో మెరిసింది ఈ భామ. అలాగే ఓ తమిళ సినిమాలోనూ నటిస్తోందీ అందాల తార. తాజాగా సోషల్ మీడియాలో అదిరిపోయే ఫోటోలను పంచుకుంది.

## చీరకట్టులో స్టన్నింగ్ ఫోజులతో గ్లామర్ బ్యూటీ



ఒకే ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ అయిపోయిన ఈ హీరోయిన్ ఎవరో తెలుసా.. ? తొలి చిత్రంతోనే ఆకట్టుకుంటున్న ఈ అమ్మడు.. ఇప్పుడు అవకాశాల కోసం ఎదురుచూస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోజులతో రచ్చ చేస్తుంది. ఇంతకీ ఈ ముద్దుగుమ్మ ఎవరంటే.సోషల్ మీడియాలో హీరోయిన్లు చాలా యాక్టివ్ గా ఉంటున్న సంగతి తెలిసిందే. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెట్టింట తెగ హడావిడి చేస్తుంటారు. తాజాగా ఓ హీరోయిన్ చీరకట్టులో షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతుంది. క్యూట్ క్యూట్ ఫోజులతో మెంటలెక్కిస్తుంది ఈ ముద్దుగుమ్మ. సోషల్ మీడియాలో హీరోయిన్లు చాలా యాక్టివ్ గా ఉంటున్న సంగతి తెలిసిందే. నిత్యం ఏదోక పోస్ట్ చేస్తూ నెట్టింట తెగ హడావిడి చేస్తుంటారు. తాజాగా ఓ హీరోయిన్ చీరకట్టులో షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతుంది. క్యూట్ క్యూట్ ఫోజులతో మెంటలెక్కిస్తుంది ఈ ముద్దుగుమ్మ.పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ మరెవరో కాదు.. పాయల్ రాజ్ పుత్. ఆర్ ఎక్స్ 100 సినిమా తో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీలో నెగిటివ్ షేడ్స్ లో కనిపిస్తూనే గ్లామర్ అరాచకం సృష్టించింది. ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. పైన ఫోటోలో కనిపిస్తున్న హీరోయిన్ మరెవరో కాదు.. పాయల్ రాజ్ పుత్. ఆర్ ఎక్స్ 100 సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఈ మూవీలో నెగిటివ్ షేడ్స్ లో కనిపిస్తూనే గ్లామర్ అరాచకం సృష్టించింది. ఒక్క సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది.కానీ ఆ తర్వాత ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తెలుగులో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో అందాల రచ్చ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి. కానీ ఆ తర్వాత ఈ అమ్మడుకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తెలుగులో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తుంది. మరోవైపు సోషల్ మీడియాలో అందాల రచ్చ చేస్తుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే పాయల్.. ఇప్పుడు ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తుంది. అలాగే చీరకట్టులోనూ గ్లామర్ టచ్ ఇస్తుంది ఈ వయ్యారి. తాజాగా మెరుపుల చీరలో మరోసారి స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ గ్లామర్ తో ఆకట్టుకునే పాయల్.. ఇప్పుడు ట్రెడిషనల్ లుక్కులో దర్శనమిస్తుంది. అలాగే చీరకట్టులోనూ గ్లామర్ టచ్ ఇస్తుంది ఈ వయ్యారి. తాజాగా మెరుపుల చీరలో మరోసారి స్పెషల్ అట్రాక్షన్ అయ్యింది. 1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించింది పాయల్. ముంబైలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈ అమ్మడు.. తర్వాత మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టింది. పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.1992 డిసెంబర్ 5న న్యూఢిల్లీలో విమల్ కుమార్ రాజ్ పుత్, నిర్మల్ రాజ్ పుత్ దంపతులకు జన్మించింది పాయల్. ముంబైలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన ఈ అమ్మడు..' అడుగుపెట్టింది. పంజాబీ సినిమా చన్నా మేరేయా (2017) సినిమాతో సినీ రంగ ప్రవేశం చేసింది.

## రూటు మార్చిన జక్కన్న వారణాసి నుంచి ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించే అప్డేట్



విజువల్ ఎఫెక్ట్స్‌తో ఆడుకునే దర్శక ధీరుడు రాజమౌళికే సాధ్యం కాని సీన్ ఉంటుందా..? ఆయన్నే భయపెట్టేంత గ్రాఫిక్స్ వారణాసిలో ఉండబోతున్నాయా..? షూట్ చేసిన సీన్‌కు ఎఖీశ చేయడానికి కూడా ఒకటికి పదిసార్లు ఆలోచించుకునేలా వారణాసిలో సీక్వెన్సులు ఉండబోతున్నాయా..? సూపర్ స్టార్ మహేష్ బాబు వారణాసి సినిమాపై మరిన్ని అప్‌డేట్స్ రీసెంట్ గా బయటికొచ్చాయి. అవేంటో చూద్దాం..?అదేంటో గానీ గత సినిమాలకు భిన్నంగా వారణాసి ప్రమోషన్స్ చేసుకుంటున్నారు రాజమౌళి. ఇదివరకు తల బాదుకున్నా సింగిల్ అప్‌డేట్ ఇవ్వని రాజమౌళి.. ఇప్పుడు మాత్రం అడక్కుండానే అన్నీ చెప్తున్నారు. మొన్నటికి మొన్న ఒకే ఇంటర్వ్యూలో చాలా విషయాలు చెప్పారు మహేష్ అండ్ ప్రియాంక. తాజాగా జక్కన్న సైతం వారణాసిపై హాట్ అప్‌డేట్స్ ఇచ్చారు. ఒక్కటైతే నిజం.. గత సినిమాలతో పోలిస్తే వారణాసి షూటింగ్ రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేస్తున్నారు దర్శక ధీరుడు. ఇప్పటికే 50 శాతం షూట్ పూర్తైంది.. అందులో మేజర్ సీక్వెన్సులు అన్నీ పూర్తి చేసారు జక్కన్న.అంతేకాదు తన కెరీర్‌లోనే మోస్ట్ డిఫికల్ట్ సీన్ అయిన రామాయణ సీక్వెన్స్ కూడా పూర్తి చేసినట్లు తెలిపారు రాజమౌళి. విఎఫ్ఎక్స్ కోసం చాలా కష్టపడుతున్నామని తెలిపారు. జూన్ 2026 లోపు వారణాసి షూటింగ్ పూర్తైపోతుందని క్లారిటీ ఇచ్చారు జక్కన్న. జులై నుంచి పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ మీదే ఫోకస్ చేయబోతున్నారు. 2027 ఎప్రిల్ 7న విడుదల అని డేట్ ఇచ్చారు టీం. దానికి తగ్గట్లుగానే షూట్ ప్లాన్ చేస్తున్నారు దర్శక ధీరుడు. మొత్తానికి మర్యాద రామన్న తర్వాత రాజమౌళి అంత వేగంగా పూర్తి చేసిన సినిమా వారణాసే అవుతుందేమో..

## ఆ సాంగ్ పూరికి వినిపిస్తే క్యాసెట్ తీసుకెళ్లి ఇంట్లో పెట్టుకో అన్నాడు



సంగీత దర్శకుడు చక్రి గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. క్లాసికల్ రాగం నుంచి తాను మాడిఫై చేసిన ఆ పాట కృష్ణవంశీ, అల్లు అరవింద్ లాంటి ప్రముఖులను ఆకట్టుకుందని చెప్పారు. ఆ వివరాలు ఇలా.. టాలీవుడ్ సంగీత దర్శకుడు చక్రి గతంలో ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కీలక విషయాలను పంచుకున్నారు. ఒక పాట కోసం కృష్ణవంశీ స్వయంగా లొకేషన్‌కు వచ్చి అభినందించారని చక్రి తెలిపారు. "చక్రి, చాలా బాగా చేశావ్" అని కృష్ణవంశీ పొగిడారని చెప్పుకొచ్చారు.పూరి జగన్నాథ్, అల్లు అరవింద్ కూడా ఆ పాట పట్ల చాలా సంతోషం వ్యక్తం చేశారని చక్రి పేర్కొన్నారు. ఈ పాట ఒక క్లాసికల్ రాగం నుంచి పుట్టిందని, దానిని తాను కొద్దిగా మార్పులు చేసి రూపొందించానని చక్రి వెల్లడించారు. ఫైనల్ వాయిస్ మిక్సింగ్ సమయంలో, హరిహరన్‌తో పాడించామని ఆయన అన్నారు. ఒక సందర్భంలో, తన ఆఫీస్‌లో జిమ్ చేస్తున్న పూరి జగన్నాథ్‌కు ఈ పాట వినిపించినప్పుడు, ఆయన "ఈ క్యాసెట్ తీసుకెళ్లి మీ ఇంట్లో పెట్టుకొని నువ్వే విను. నాకు మాత్రం నీ

Printed by SREE SESHA SAI ENTERPRISES Published by KANDADI MAHENDER REDDY on behalf of KANDADI MAHENDER REDDY, printed at MEDCHAL MALKAJGIRI and published at Flat no.101, Ushodaya Towers, IDA Jeedimetla, Quthbullapur editor KANDADI MAHENDER REDDY, RNI NO ; TGTEL/25/A0880, CONTACT : 94906 17666, 9490617567